APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం



సంపుటి : 1 | సంచిక : 12 | ఒంగోలు | ఆదివారం 14-9-2025 | ఎడిటర్ : కుమార్ | పబ్లిషర్ : నరాల మురళీ | పేజీలు : 4 | వెల : రూ. 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

## జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి

**ఆవేశాలకు లోనై ఘర్షణకు తావివ్వవద్దు: డిప్యూటీ సీఎం పవన్**

**కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ సూచనలు**



**అమరావతి, ప్రజలకుచేరువ ప్రతినిధి :** రాష్ట్రంలో అభివృద్ధి దిశగా సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈమెరకు జనసైనికులకు పలు సూచనలు చేస్తూ ఓ

మిగతా 2లో

## 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు

**ఎస్పీల బదిలీలపై సీఎం చంద్రబాబు కసరత్తు**

**7 జిల్లాల ఎస్పీలుగా కొత్తవారికి అవకాశం.. 14 జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం**




**అమరావతి, ప్రజలకుచేరువ ప్రతినిధి :** పాలనపై పట్టు సాధించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇటీవలే కొన్ని ఐఏఎస్‌లను బదిలీ చేయగా, తాజాగా ఎస్పీల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు పూర్తి చేశారు. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించారు. వీరిలో 7 జిల్లాలకు ఎస్పీలుగా

మిగతా 2లో



## కొనసాగుతున్న అల్పపీడనం

**రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్షసూచన**

**ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు**

**పలు జిల్లాల్లో నిలిచిన రాకపోకలు**

**ఏఎన్ఎం, ఆశ వర్కర్ల వృత్తి నిబద్ధత**

**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**
మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర0

మిగతా 2లో

## సోషల్ మీడియా పోస్టులతో తస్మాత్ జాగ్రత్త

**ప్రతి ఫిర్యాదు పైనా యాక్షన్ తీసుకుంటే!**

**తిట్టడం, బెదిరించడం ఒక్కటే కాదు ఫేక్‌న్యూస్ వ్యాప్తి**

**స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని కేంద్రానికి**

**సూచించిన సుప్రీం కోర్టు**





**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**
చేతిలో ఫోన్, ఫోన్‌లో డేటా, సోషల్ మీడియాలో ఖాతా ఈ మూడు చాలు. ప్రపంచం మొత్తం అరచేతుల్లోనే ఉంది అనుకుంటాం. అయితే ఈ స్వేచ్ఛ ఎంత మేలు చేస్తుందో, అంతకు పదింతలు కష్టనష్టాల్ని తెస్తోంది. సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధినేతల వరకు చిన్న, పెద్ద తేడా లేదు. ఎందరో సోషల్ మీడియా బాధితులుగా మారుతున్నారు. రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటనకి హద్దులు ఉంటాయని మరిచిపోవడంతోనే వస్తున్న చిక్కులివి. ఇదే సంగతి మరోసారి స్పష్టం చేసింది సుప్రీం కోర్టు. దేశవ్యాప్తంగా రోజుకో తల నొప్పి తెస్తున్న వివిధ రకాల సోషల్‌మీడియా పోస్టింగ్‌ల కట్టడికి మార్గదర్శకాలు అవసరమని కేంద్రానికి సూచించింది. భారతదేశంలో సామాజిక

మిగతా 2లో

## ఆటోమిత్ర పథకం మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం

**ఏపీలో ఆటోడ్రైవర్లకు ఆర్థిక సాయం**

**ఈనెల 17 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**



**అమరావతి, ప్రజలకు చేరువ ప్రతినిధి :**
ఆటోమిత్ర పథకం కింద దసరా రోజున ఆటోడ్రైవర్ల ఖాతాలో రూ.15 వేల చొప్పున జమ చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఈ ఆర్థిక సాయం వర్తించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు పథకం అమలు, అర్హతలు, తదితర వివరాలతో ఆదేశాలు జారీ చేసింది. బీమా, ఫిట్‌నెస్, మరమ్మతులు, ఇతర అవసరాల కోసం ఈ ఆర్థిక సాయం చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ

మిగతా 2లో

## ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధి

**జిల్లా కలెక్టర్. పి. రాజాబాబు**













**ఒంగోలు, ప్రజలకి చేరువ ప్రతినిధి**
ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా సమగ్రముగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్. పి. రాజా బాబు చెప్పారు. ప్రకాశం జిల్లా 39వ కలెక్టరుగా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎన్.ఎస్.పీ. గెస్ట్ హౌస్ కు వచ్చిన కలెక్టరుకు జాయింట్ కలెక్టర్ . ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో .బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రకాశం భవనముకు తోడుకొని రాగా వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య జిల్లా కలెక్టరుగా రాజా బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పొలిటికల్ గవర్నెన్స్ పై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టుతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై తాను దృష్టి సారిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పలువురు జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## భార్య హత్య-భర్త ఆత్మ హత్య?

**ఒంగోలు వైద్యశాలలో చికిత్సపొందుతున్న భర్త !రంగంలోకి దిగిన పోలీసులు**

**లోతైనా దర్యాప్తు కోసం డాగ్స్కవాడ్ ను రంగంలోకి దింపిన మర్రిపూడి పోలీసులు**

**ఉలిక్కిపడిన పొదిలి, మర్రిపూడి ప్రాంత ప్రజలు**








**(పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిధి)**
మర్రిపూడి మండలం రేగలగడ్డ గ్రామంలో భార్యను హత్యచేసి భర్త హాత్మ చేసుకున్న సంఘటన ప్రకాశంజిల్లాలో శనివారం ఒక సంచలనంగా మారింది. ఒక్కసారిగా పొదిలి, మర్రిపూడి మండలాలు ఉలిక్కిపడ్డాయి. ఈ సంఘటనలో భార్య చనిపోగా భర్త కొనపిరితో కొట్టు మీట్టాడుతుంటే మర్రిపూడి ఎస్సై ఆధ్వర్యంలో అతనిని మెరుగైన వైద్యంకోసం ఒంగోలు తరలించారు. ఈకేసును అషా, తమషిగా తీసుకోకుండా జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో లోతైనా సమాచారం కోసం మర్రిపూడి పోలీసులు జిల్లా నుండి డాగ్స్కేడ్ ను తెపుంచారు. ఒంగోలు నుండి వచ్చిన డాగ్ విగతజీవిగా పడిపోయిన మహిళశవం నుండి వారి ఇంట్లోనే కలియతిరిగిందని సమాచారం. అయితే పోలీసులు ఇంకా ముమ్మార దర్యాప్తు చేపట్టారు. భర్త,భార్యను హత్యచేసి తాను ఆత్మ హత్య చేసుకున్నాడా?లేక ఇకెవరైనా భార్య, భర్తలను హత్య చేశారా?అనే కోణంలో మర్రిపూడిపోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. ఒంగోలు వైద్యశాలలో చికిత్సపొందుతున్న మృతిచెందిన మహిళ భర్త స్పృహలోకివస్తేగాని నిజ నిజాలు తెలియాల్సిఉంది. ఏది ఏమైనా క్షనలాల్లో స్పందించి విచారణ చేపట్టన మర్రిపూడి ఎస్సైకి ఆ గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం

# సంపాదకీయం

## ఇజ్రాయిల్ దుర్మార్గం

దాదాపు 75 సంవత్సరాలకు పైగా పాలస్తీనాను ఆక్రమించుకున్న ఇజ్రాయిల్ గాజాలో ప్రతిరోజూ జరుపుతున్న మారణహోమం జాతి నిర్మూలనే (జినోసైడ్) అని ప్రపంచం ఇప్పుడు గుర్తిస్తోంది. నిద్రించడానికి కూడా స్థలం లేని లక్షలాది మంది ప్రజలు గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న క్రూరమైన బాంబు దాడుల బారిన పడుతున్నారు. గడిచిన 23 నెలల కాలంలో 64 వేల మందికి పైగా పాలస్తీనియన్లు ఇజ్రాయిల్ ప్రత్యక్ష దాడుల్లో మృత్యువాత పడ్డారు. వీరిలో పదివేల మందికి పైగా పసిపిల్లలు, మహిళలు, వృద్ధులు ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మంగళవారం ఖతార్‌పై ఇజ్రాయిల్ చేసిన దాడి ఆ దేశ దుర్మార్గానికి నిదర్శనం. అంతర్జాతీయ చట్టాలను పట్టించుకోకుండా, పాలస్తీనా నాయకులను చంపడమే లక్ష్యంగా ఆ ప్రాంతంలోని ఇతర దేశాలపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు ఇది తాజా ఉదాహరణ. 10 నెలల క్రితం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. దీంతో ఇజ్రాయిల్‌కు సన్నిహితంగా ఉండే పలు పాశ్చాత్య దేశాలు కూడా ఆ దేశానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నాయి. కనీసం చర్యలు తీసుకుంటున్నట్లుగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నాయి. వీటిలో కొన్ని దేశాలు ఇజ్రాయిల్ మంత్రులపై ఆంక్షలను, నిషేధాలను సైతం ప్రకటించాల్సి వస్తోంది. కానీ, మన దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మాత్రం ఇవేమీ పట్టడం లేదు. ఇజ్రాయిల్ దౌష్ట్యానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న అభిప్రాయాలను బేఖాతరు చేస్తూ ఆ దేశంతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మోడీ సర్కారు నిర్ణయించింది. దీనిలో భాగంగానే ఐక్యరాజ్యసమితి సైతం గౌరవించని ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్‌కు మన దేశం స్వాగతం పలకడాన్ని చూడాల్సి ఉంటుంది. ఈ పర్యటనలో భాగంగానే ఇజ్రాయిల్‌లో పెట్టుబడులకు సంబంధించిన ఒక ఒప్పందాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం చేసుకుంది. పాలస్తీనా రాజ్యాన్ని, పాలస్తీనియన్ ప్రజల ఉనికిని కూడా గుర్తించడానికి నిరాకరించిన స్మోట్రిచ్‌ను అంతర్జాతీయ సమాజం ఒక నేరస్తుడిగా, తీవ్రవాద జాత్యహంకారిగా పరిగణిస్తోంది. అటువంటి వ్యక్తితో, దుష్ట రాజ్యానికి లబ్ధి కలిగించేలా ఒప్పందం చేసుకోవడంతో అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ట మసకబారింది.

వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ స్థిరనివాసులను పాలస్తీనియన్లపై హింసకు ప్రేరేపించినందుకు బ్రిటన్, కెనడా వంటి పాశ్చాత్య దేశాలు అతన్ని నిషేధించాయి. 20 సంవత్సరాల క్రితం గాజా నుండి యూదు సెటిలర్లను ఇజ్రాయిల్ ఉపసంహరించు కోకుండా నిరోధించడం కోసం ఉగ్రవాద చర్యకు సిద్ధమౌతున్న అతనిని ఇజ్రాయిల్ పోలీసులే అరెస్ట్ చేశారు. అతనితో కలిసి ఒప్పందం చేసుకోవడం ద్వారా ఇజ్రాయిల్ మిత్రదేశాలు కూడా తిరస్కరించే నేరపూరిత చర్యను భారత్ ఆమోదించినట్లైంది. ఇది మొదటి నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక సంప్రదాయం కలిగిన భారత ప్రజలను అవమానించడమే!

ఐక్యరాజ్యసమితి 80వ వార్షిక సమావేశం మంగళవారం న్యూయార్క్‌లో ప్రారంభమైంది. ఈ నెల 28వ తేది వరకు కొనసాగే ఈ సమావేశం చివరి వారంలో ప్రపంచ స్థాయి నాయకులు హాజరయ్యే జనరల్ అసెంబ్లీ జరుగుతుంది. ఆలోగా గాజాపై దాడులను ఆపాలని లేని పక్షంలో పాలస్తీనాను అధికారికంగా గుర్తిస్తామని ఫ్రాన్స్, బ్రిటన్ దేశాలు హెచ్చరించాయి. దీనికి మరిన్ని పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకుంటామని ఇజ్రాయిల్ బెదిరింపులకు దిగడంతో యూరప్ దేశాల్లో సామాన్య ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి అనేక దేశాల్లో ఇజ్రాయిల్ దురాగతాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజలు నిరసనలకు దిగుతున్నారు. పాలస్తీనా ప్రజలతో సంఘీభావం పెరుగుతోంది. ప్రజల నుండి వ్యక్తమవుతున్న ఈ ఆగ్రహం కారణంగానే అనేక పాశ్చాత్య దేశాలు ఇష్టం లేకపోయినా తమ వైఖరిని మార్చుకున్నట్టు పైకైనా కనపడాల్సి వస్తోంది. మన దేశం మాత్రం దీనిని గుర్తించడానికి నిరాకరిస్తుండటం దారుణం. ఇటీవల పరిణామాలతో

(మొదటి పేజీ తరువాయి)

## జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి

ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి కుట్రలకు వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ముసుగు మార్గంలో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతో, మరో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తులు నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నామని అన్నారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దని చెప్పారు. అలా ఆవేశాలు ప్రదర్శించే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయి.

**సమస్య జటిలం చేయొద్దు :** ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనలు ఇందుకు సంబంధించి పవన్ తెలిపారు. ఒక ట్యూబ్ ఛానెల్‌లో ఒక వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడాడని, అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి, ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను పసిగట్టాలని అన్నారు. చట్ట ప్రకారం కేసులుపెట్టి ముందుకు వెళ్లాలన్నారు. తొందరపడి మరో మార్గంలో వెళ్లి ఘర్షణపడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని వివరించారు. ప్రజల మధ్య సామరస్య వాతావరణం చెడగొట్టి రెచ్చగొట్టే నాయకులు బయటకు వస్తారన్నారు.

**మచిలీపట్నం వివాదంపై పార్టీలో అంతర్గత విచారణకు ఆదేశం :** కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకొచ్చే విధంగా ప్రవర్తించే వారిపై నియంత్రణ చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ దిశగా ముందుకు వెళ్లాలని జనసేన నాయకులు, శ్రేణులతోపాటు కూటమి నాయకులకు సూచిస్తున్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారిని, అభ్యంతరకర రీతిలో మాట్లాడేవారిని చట్టం ముందు నిలపాలని కొరకు. వీరి వెనక ఉండి వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసేవారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ నాయకులకి ఆదేశాలు ఇచ్చానన్నారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని సూచించారు. కుట్రలు చేసేవారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్యయుతంగా, చట్ట ప్రకారమే తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ సూచించారు.

**'సూపర్ సిక్స్-సూపర్ హిట్' - భారీగా తరలివచ్చిన జనం**

మరోవైపు పవన్ కల్యాణ్ చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో తొలగించేలా డిమాండ్ చేయాలని కోరుతూ దాఖలైన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్)ను హైకోర్టు కొట్టేసిన సంగతి. ఇలాంటి చిత్రపటాలను ఏర్పాటు చేయకూడదని ఎక్కడా నిషేధం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ పిల్‌ను రాజకీయ ఉద్దేశాలతో వ్యాఖ్యానించింది. సమాజానికి ఉపయోగపడే శ్రద్ధ పెట్టి పిల్‌లు వేయాలని పిటిషనర్‌ను హైకోర్టు హితవు పలికింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవి ఆధ్వర్యంలో ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

## 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు

కొత్త అధికారులకు అవకాశం కల్పించారు. 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ అయ్యారు. మిగిలిన 12 జిల్లాలకు ఇప్పుడు ఉన్నవారినే కొనసాగించాలని నిర్ణయించారు. ఎస్పీల బదిలీలను గుర్తించే బీఆర్ అంబేద్కర్ కోనసీమకు రాహుల్ మీన, బాపట్లకు ఉమామహేశ్వర్, నెల్లూరుకు అజిత వేజెండ్ల నియమితులయ్యారు. తిరుపతికి సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లాకు ధీరజ్ కునుగిలి, కడప జిల్లాకు నచికేత్, నంద్యాల్ జిల్లాకు సునీల్ షెరాన్ కొత్తగా నియమితులయ్యారు. వీరంతా కొత్తగా జిల్లాలకు ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటికే ఎస్పీలుగా కొనసాగుతున్న వారిలో ఎఆర్ దామోదర్ ను విజయనగరం జిల్లాకు, విద్యాసాగర్ నాయుడును కృష్ణాజిల్లాకు, వకుల్ జిందాల్ ను గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు. చేసారు. డి. కృష్ణారావును పల్నాడు జిల్లాకు, హర్షవర్ధన్ రాజును ప్రకాశం జిల్లాకు, తుషార్ డూడిని చిత్తూరు జిల్లాకు, సతీష్ కుమార్ ను శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ చేశారు. శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగనున్నారు. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్త ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

సీఎం దిశానిర్దేశం: జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. జిల్లాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీలు ఉండి. ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు, లా అండ్ ఆర్డర్ సహా పలు ఎస్పీలకు సీఎం దిశా నిర్ణయం చేసారు. రాజకీయ ముసుగులో జరిగే నేరాలను ఉపేక్షించవద్దని సూచించారు. వివేకా హత్య, సింగయ్య మృతిని స్టడీ కేసులుగా చూడాలన్నారు. టెక్నాలజీ సాయంతో దర్యాప్తులో అత్యుత్తమ ఫలితాలు రాబట్టే అవకాశం ఉంది, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించాలన్నారు. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేసి చంద్రబాబు ఉంచారు. అనంతరం మంత్రులు, సెక్రటరీలతో సీఎం సమావేశం అయ్యారు. 15, 16 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ అజెండా, నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు. అధికారుల బదిలీలతో పాలనలో వేగం పెంచే ప్రయత్నాల్లో ముఖ్యమంత్రి ఉన్నారు. మంత్రులు మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా పని చేయాలని సీఎం సూచించారు. సమస్యలు, సవాళ్లు దాటి సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం. ఇప్పుడు పాలనలో వేగం పెరగాలంటూ మంత్రులకు, చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ కలెక్టర్ల బదిలీ: ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేసింది. వీరిలో పార్వతీపురం మన్యం కలెక్టర్‌గా ప్రభాకర్ రెడ్డి, విజయనగరం కలెక్టర్‌గా రామసుందర్ రెడ్డి, ఈస్ట్ గోదావరి కలెక్టర్‌గా కీర్తిని నియమించారు. గుంటూరు కలెక్టర్‌గా తమిమ్ అన్సారియా, పల్నాడు కలెక్టర్‌గా కృతిక శుక్లా, బాపట్ల కలెక్టర్‌గా వినోద్ కుమార్‌లను నియమించారు. ప్రకాశం కలెక్టర్‌గా రాజా బాబు, నెల్లూరు కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా, అన్నమయ్య కలెక్టర్‌గా నిశాంత్ కుమార్‌లను నియమించారు. కర్నూలు కలెక్టర్‌గా డాక్టర్ ఏ. సిరి, అనంతపురం కలెక్టర్గా ఓ. ఆనంద్, సత్య సాయి కలెక్టర్‌గా శ్యాంప్రసాద్‌లను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం బదిలీ చేసిన 12 మంది నలుగురు కలెక్టర్లకు మరొకరు జిల్లాలో పనిచేసే అవకాశం కల్పించింది. అనంతపురం కలెక్టర్‌ను బాపట్లకు, ప్రకాశం కలెక్టర్‌ను గుంటూరుకు, నెల్లూరు కలెక్టర్‌ను అనంతపురానికి, పార్వతీపురం మన్యం కలెక్టర్‌ను శ్రీ సత్యసాయి జిల్లాకు మార్చారు. మిగిలిన 8 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేసింది. మొత్తమ్మీద 12 జిల్లాల్లో కొత్త కలెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## తస్మాత్ జాగ్రత్త

✓ మాధ్యమాల్లో పోస్టులు శృతిమించుతున్నాయా? ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నాయా? భావప్రకటనా స్వేచ్ఛ దుర్వినియోగం అవుతోందా? ప్రింట్, టీవీ మీడియాలకు ఉన్నట్టే సోషల్ మీడియాకు కూడా కొన్ని నియమనిబంధనలు రూపొందించాలా? ఇదే అంశంపై

దేశంలో సామాజిక మాధ్యమాలు: ఒకరి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ. మరొకరి హక్కును హరించ కూడదు. సోషల్ మీడియా విషయంలో సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యం, ప్రాధాన్యత ఏమిటి? దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టే స్వయంగా పరిమితులు గుర్తు చేసేంతగా సోషల్ మీడియాలో ఏం జరుగుతోంది? సోషల్‌మీడియా రాకతో చాలా దేశాల్లో ప్రభుత్వాలే కూలిపోయాయి. చట్టాలు మారాయి. సంకెళ్లు తెగాయి. పరదాలు తొలగాయి. మనదేశంలో సామాజిక మాధ్యమాలు అలాంటి నిర్మాణాత్మక పాత్ర పోషిస్తున్నాయా, సుప్రీం కోర్టు అయితే కేంద్రానికి స్పష్టంగా మార్గదర్శకాలు అవసరమని చెప్పింది. అయితే అవి ఎలా ఉండాలి? స్వేచ్ఛకు, పరిమితులకు మధ్య హద్దుల్ని నిర్ణయించేది ఎవరు? ఎలా?మిగిలిన దేశాలతో పోల్చి చూసినప్పుడు సోషల్ మీడియా వినియోగంలో మనమే ఇలా ఉన్నా మా అన్నిచోట్లా ఇదే పరిస్థితా? ముఖ్యంగా రెచ్చగొట్టడం, అసభ్యపదజాలాల విషయంలో సోషల్ మీడియా వాడే వరకు వస్తున్నారంటే.

వాళ్లంతా ఎంతోకొంత చదువుకున్నవారే. అలాంటి వారే ఎందుకు ఇంతగా దారి తప్పి, హద్దు మీరి ప్రవర్తిస్తున్నారు? ప్రభుత్వాల్ని, ప్రజా ప్రతినిధుల్ని ప్రశ్నించడం ప్రజల హక్కు. వ్యంగ్యాన్ని జోడించడం సర్వ సాధారణం. ఆ మాత్రానికే కేసులు పెడతారా చాలా సందర్భాల్లో వచ్చే ప్రశ్న ఇది. మన ప్రజలు, ప్రభుత్వం విషయం కాసేపు అటుంచండి. ఇవాళ మనం దేశంలో చూస్తున్న సోషల్ మీడియా విచ్చలవిడితనంగా వినియోగిస్తున్నారు.

ప్రతి ఫిర్యాదు పైనా యాక్షన్ తీసుకుంటే: తిట్టడం, బెదిరించడం ఒక్కటే కాదు ఫేక్‌న్యూస్ వ్యాప్తి, వ్యక్తిగత డేటా దుర్వినియోగం వీటి పరంగా సోషల్ మీడియా విసురుతున్న సవాళ్లు చేస్తున్నారు. అవి ఎంత నష్టం చేస్తున్నాయి? ప్రింట్, టెలివిజన్ మాధ్యమాలకు కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. అవి సోషల్ మీడియాకు వర్తించే విధంగా, ప్రస్తుతం ఉన్న చట్టాల్లో ఎలాంటి మార్పులు చేయాలి. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్ వంటి వాటిల్లో బాగా ఫాలోయింగ్ ఉన్న అక్కౌంట్ల నుంచి అభ్యంతరకరమైన పోస్టు వచ్చినప్పుడు మనమేదైనా ఫిర్యాదు చేస్తే దానిని తేలిగా తీసిపారేస్తున్నాయి తప్ప ఆ సంస్థలు సీరియస్‌గా తీసుకోవట్లేదు. దానికి కారణం అలా వచ్చిన ప్రతి ఫిర్యాదు పైనా యాక్షన్ తీసుకుంటే తమ బిజినెస్ దెబ్బతింటుందనే భయమా!

మనది గొప్ప ప్రజాస్వామ్య దేశం కావచ్చు. పొలిటీషియన్స్, సినీసెలబ్రటీస్ అంటే చాలామందికి చిన్నచూపు ఉండచ్చు. అంతమాత్రాన వాళ్ల ఫేక్ ఫోటోలు, వీడియోలు సృష్టించి, వారిని, వారి కుటుంబాలను తలెత్తుకోలేని మాటలు రాయటం అన్యాయం కాదా? ఇక్కడ బాధితులు అవుతున్న వారికి ఎలాంటి రక్షణ లేకుండా పోతుంది. నేటి ప్రతిధ్వని చర్చలో జీబీ రెడ్డి, వైస్ ఛాన్సలర్,నేషనల్ లా యూనివర్సిటీ, సాయి సతీష్, సైబర్ టెక్నాలజీ నిపుణుడు, బాలలత, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడామీ పాల్గొన్నారు.

## విడుదల చేసిన ప్రభుత్వం

చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఈ ఆర్థిక సాయం వర్తించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు పథకం అమలు, అర్హతలు, తదితర వివరాలతో ఆదేశాలు జారీ చేసింది. బీమా, ఫిట్‌నెస్, మరమ్మతులు, ఇతర అవసరాల కోసం ఈ ఆర్థిక సాయం చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు ఆదేశాలు జారీ చేశారు.

మార్గదర్శకాలు ఇవే

లబ్ధిదారులు సొంత వాహనం, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి.

లబ్ధిదారులు తమ వాహనానికి ఏపీ రిజిస్ట్రేషన్, ఫిట్ నెస్, టాక్స్ చెల్లింపు ధ్రువపత్రాలు కలిగి ఉండాలి.

మూడు, నాలుగు చక్రాల సరకు రవాణా వాహనాలకు పథకం వర్తించదు.

లబ్ధిదారుడు తప్పని సరిగా ఆధార్, రేషన్ కార్డు కలిగి ఉండాలి.

కుటుంబంలో ఒకవాహనదారుడికి మాత్రమే పథకం వర్తింపు.

లబ్ధిదారుల ఎంపిక , పథకం అమలు కోసం చర్యలు చేపట్టనున్న గ్రామ వార్డు సచివాలయాలు, రవాణాశాఖ.

ఈనెల 17 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ.

ఈ నెల 24 నాటికి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయనున్న ప్రభుత్వం

అక్టోబర్ 1న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేయనున్న ప్రభుత్వం

వాహనమిత్ర పథకంతో 2.90 లక్షల మందికి లబ్ధి - రూ.435 కోట్ల మేర ఆర్థికసాయం

ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తామని స్త్రీశక్తి పథకం కింద ప్రారంభించిన రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఆ మేరకు వాహన మిత్ర పథకం ద్వారా అర్హులైన వారికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు అనంతపురంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆటోలతో పాటు ట్యాక్సీలు, మ్యాక్సీ క్యాబ్ చోదకులకూ లబ్ధి అందించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సొంత ఆటో కలిగినవారికి వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా లబ్ధి అందించారు. ఆ సమయంలో వివిధ నిబంధనల కారణంగా అర్హతలున్నా కొందరు పథకానికి దూరమైనట్లు విమర్శలు వినిపించాయి. అలా కాకుండా పారదర్శకంగా పథకం అమలు చేసేలా కసరత్తు చేస్తున్నారు. ఉచిత బస్సు పథకానికి ఆటోవాలాల రైట్ రైట్ : మరోవైపు సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో తాము నష్టపోతున్నామంటూ ఆటోవాలాలు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో దసరాకు ఆటోడ్రైవర్లకు ఆటోమిత్ర పథకం కింద రూ.15 వేలు వారి ఖాతాల్లో వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్‌సిక్స్ - సూపర్‌హిట్ సభలో ప్రకటించడంతో వారంతా ఆనందంలో మునిగిపోయారు. గురువారం కాకినాడలో ఆటో యూనియన్ నాయకులే ఆటోలపై ఉచిత బస్సు ప్రయాణ పథకం స్టిక్కర్లను అంటించి ప్రచారం చేయడం విశేషం.

## కొనసాగుతున్న అల్పపీడనం

దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఏరు దాటి వెళ్లి టీకాలు వేశారు : పార్వతీపురం మన్యం జిల్లాలో ఏఎన్ఎం, ఆశ వర్కర్ తమ వృత్తి పట్ల నిబద్ధతను చాటుకున్నారు. సాలూరు మండలం తోనాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన గ్రామాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి పెద్ద ఏరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ఏరుకు అవతలి వైపు గ్రామాలకు వెళ్లడం కష్టంగా మారింది. ఆశా వర్కర్‌తో కలిసి ఏఎన్ఎం సావిత్రి వరద ఉధృతిని చూసి వెనకడుగు వేయకుండా గర్భిణీలకు టీకాలు వేసేందుకు ఏరు దాటి వెళ్లారు. మహిళలైనా భయపడకుండా సమయానికి వెళ్లి గర్భిణీలకు టీకాలు వేసినందుకు వారిని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అజయ్ అభినందించారు.

**నిలిచిన రాకపోకలు :** అల్పపీడనం కారణంగా విజయవాడలో మోస్తరు వర్షం కురిసింది. దీంతో రాకపోకలు సాగించేందుకు పడుతున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలించింది. అనంతపురం నగరంలో గంటపాటు మోస్తారు భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన కూడళ్లు సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్ సమీపంలో నీరు పెద్ద ఎత్తున నిలిచి వాహన రాకపోగాలకు ఇబ్బంది ఎదుర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవటంతో రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచింది. గుంటూరు నగరంలో శుక్రవారం కుండపోత వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. రహదారుల వెంట నిలిపి ఉంచిన వాహనాలు సగం వరకు నీట మునిగాయి. బ్రాడిపేట, అరండల్ పేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో రోడ్లపైకి వరద చేరింది. మూడు వంతెనలు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వాన నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మహానందిలో భారీ వర్షం కురిసింది. నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ఆలయ పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆలయంలోని కోనేరులు పొంగిపొర్లాయి. ఆలయ సందర్శనకు వచ్చిన భక్తులు వర్షంలోనే కోనేట్లో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. సాధారణ భక్తులు ఇబ్బందులు పడ్డారు. మూడేళ్ల తర్వాత నిండిన గాజుల దిన్నె ప్రాజెక్టు : కర్నూలు జిల్లాలోని ప్రధాన జలాశయమైన గాజులదిన్నె ప్రాజెక్టు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా నిండిపోయింది. మూడేళ్ల తర్వాత ప్రాజెక్టు నిండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండ, దేవనకొండ, ఆస్పరి, మద్దికేర మండలాల్లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీ వరద వస్తోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి పదివేల క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నేటి నిల్వ సామర్థ్యం 4.5 టీఎంసీలు.

**శ్రీశైలం ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద :** శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద పెరుగుతుండటంతో 3 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,20,279 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి 1,79,,104 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 3 స్పిల్‌వే గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 82,824 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 210.51 టీఎంసీలుగా కొనసాగుతోంది.

**నిండుకుండలా సోమశిల :** నెల్లూరు సోమశిల జలాశయం నుంచి ఆదివారం పెన్నానది ద్వారా నీటిని దిగువకు విడుదల చేయనున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. 73 టీఎంసీలతో నిండికుండులా సోమశిల జలాశయం ఎగువన కురుస్తున్న వర్షాలకు జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం నిండుకుండల మారింది. ఎగువ నుంచి జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. జలాశయం నుంచి ప్రస్తుతానికి దిగువకు 13 వేల క్యూసెక్కు ల నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రధాన గేట్ల నుంచి పెన్నా ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో పెన్నా పరివాహక ప్రాంతాలైన అనంతసాగరం, చేజర్ల, ఆత్మకూరు, సంగం, మండలాల ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లాలో వర్షాలు కురవకముందే జలాశయంలోకి నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చిల్లరుంటేనే బస్సు ఎక్కండి

**ఆర్డినరీ బస్సుల్లో టిమ్ము స్కాన్ పనిచేయ్యడంలేదు,డిజిటల్ పేమెంట్లు మరిచిపోండి !**

**టిమ్ ఛార్జింగ్ ఫ్రీ టికెట్లకే సరిపోతుందంటున్న కండక్టర్లు**

**చిల్లర లేక డిజిటల్ పేమెంట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పురుష ప్రయాణికులు**

**చిల్లరలేకపోతే దిగిపోమంటున్న కొందరు కండక్టర్లు**



**ప్రకాశం, ప్రజలకు చేరువ పతినిధి**

జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కొన్ని ఆర్టీసీ బస్సులో ప్రయాణించే పురుష పయాణికులు తీవ్ర బ్బందులు పడుతున్నారు. ఆ ఇబ్బందులు ఛార్జికి డబ్బులు లేక కాదు డబ్బులు ఉన్నకూడ వారి వారి గమ్యం చేరేందుకు టికెట్ కు సరిపడ చిల్లరలేకపోవడం.అందులో కొన్ని ఆర్టీసీ ఆర్డినరీ బస్సులో డిజిటల్ పేమెంట్ (టిమ్ము స్కాన్ )లేక స్కాన్ చేసేందుకు కండక్టర్లు సహకరించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కండక్టర్లు నిర్లక్షణంగా టికెట్ కు సరిపడ చిల్లరుంటే ఎక్కండి లేదా దిగిపొమ్మని చెప్పడంతో పురుష ప్రయాణికులు తీవ్ర మనస్థాపానికి గురౌతున్నారు. చిల్లర విషయంలో కొందరు కండాక్టర్లు ప్రయాణికులను దురుషగా మాట్లాడటం పరిపాటిగా మారింది. ప్రయాణికులుకూడ చేసేది ఏమిలేక మిన్నకుండి పోతున్నారు. కొందరు కండాక్టర్లచేత మాటలు పడటం ఎందుకని బస్సుదిగిపోతున్నారు. మహిళకు ఫ్రీ టికెట్ ఉండడంతో డిపో మేనేజర్లు టార్గెట్ కలెక్షన్ అడగపోవడంతో కండక్టర్లు కూడ ఫ్రీ టికెట్కే ప్రాధాన్యతనిస్తు ఆర్టీసీకి ఆదాయం వచ్చిన రాకపోయినా మాకేం సంబంధం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా రీజనల్ మేనేజర్ ఇతర ప్రాంతాల డిపోమేనేజర్లు డిజిటల్ పేమెంట్( స్కాన్) పై ద్రుష్టిపెట్టి ప్రయాణానికులను ఇబ్బంది పెడుతున్న వారిపై కఠిణచర్యలు తీసుకోవాలని పురుష ప్రయాణికులు కోరుతున్నారు.

## పంటకాలువలో పడేసిన

# చని పోయిన కోళ్ళు

**పౌల్ట్రీ యజమానులపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం**



**దేవరాపల్లి/ చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి :** దేవరాపల్లి, మండలంలోని మారేపల్లి శివారు చేనులపాలెం సమీపంలో రైవాడ కాలువలోను, చెరువు ల్లోను పౌల్ట్రీ యజమానులు చనిపోయిన వందలాది కోళ్ళను రాత్రి సమయంలో వేసి వెళ్ళిపోయారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం కోళ్లు కుప్పలు తెప్పలుగా పడి ఉన్న కాలువ, చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వెంకన్న విలేకరులతో మాట్లాడారు. పంటపోలాలు మధ్యలో ఉన్న కాలువలోను చెరువులో చనిపోయిన కోళ్ళను తీసుకువచ్చి వేయడం వలన చుట్టు ప్రక్కల కళ్ళాలు వారు పోలాలు వెంట వెళ్లే వచ్చేటప్పుడు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇది ప్రజలు ప్రాణాలకు తీవ్ర ప్రమాదమని తెలిపారు. గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందనన్నారు. ఇప్పటికే పెంపుడు చేపలు చెరువుల్లో చికెన్, పశుమాంసం కుళ్ళిన వ్యర్థాలను వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పౌల్ట్రీ యజమానులు బరితెగించి ఇటువంటి ఘాతుకానికి పూనుకున్నారని తెలిపారు. వెంటనే సంబంధించిన అధికారులు చోరవ తీసుకోని వెంటనే చనిపోయిన కోళ్ళ వ్యర్థాలను తోలగించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**జగన్ మట్టి ముంత ఇచ్చి రాగి చెంబు లాక్కునే రకం.. మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**ప్రకాశం / తూర్పునాయుడుపాలెం, ప్రజలకి చేరువ ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షే మానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాటుపడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడుప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పాటుపడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ ఇలా హామీలన్నీ ఏడాదిలోనే అమలు చేశాం. ఎన్నికల్లో చెప్పా%శీ% కాబట్టి, ఎన్ని కష్టాలు న్నా అన్ని హామీలు అమలు చేస్తాం. ఆటో డ్రైవర్లకి దసరా నాడు రూ. 15 వేల ఆర్థిక సాయం అంది .స్తాం. జగన్ మట్టి ముంత ఇచ్చి రాగి చెంబు లాక్కునే రకం, నాడు జగన్ ఆటో డ్రైవర్లకి ఏడాదికి రూ.10 వేలిచ్చి, జరిమానాలు పేరుతో రూ.30 వేలు లాక్కున్నారు. సంక్షేమం పేరుతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు. చంద్రబాబు నాయుడు ఏం చేసినా ప్రజల శ్రేయస్సుకే, జగన్ ఏం చేసినా అందులో మోసం, దోపిడీ ఉంటుందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు

# పురుగుల బియ్యం



**చోడవరం, ప్రజలకు చేరువ ప్రతినిధి**

చోడవరం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు పురుగుల బియ్యం సరఫరా అవు తుంది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే బియ్యంలో పెంకు పురుగులు, తెల్ల పురుగులు దర్శనమి స్తున్నాయి. శనివారం అంగన్వాడి కేం ద్రాల్లో వండేందుకు బియ్యం తియాగా పురుగుల దర్శనమి చ్చాయని అంగన్వాడి టీచర్లు చెబు తున్నారు. ప్రభుత్వ పాఠ శాలకు సరఫరా జరిగిన బియ్యంలోనూ ఇదేవిధంగా పురుగులు ఉన్నాయని కొంతమంది ఉపాధ్యాయులు తెలుపుతు న్నారు. తమకు డిపో నెంబర్ 24 డీలర్ ఉగ్గిన సత్య రావు బియ్యం సరఫరా చేస్తున్నట్టు ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు చెబుతున్నారు.అవచ్చిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, తాను ప్యాకింగ్ చేయలేదు కదా అని డీలర్ చెబుతున్నారు.

# ఎరువుల కోసం రైతన్నల పరుగులు



**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**

మండల కేంద్రంలో గల రైతు సేవ కేంద్రానికి ఎరువులు స్టాక్ వచ్చిందని తెలుసుకొని రైతన్నలు పరుగులు తీశారు. శనివారం ఉదయం 6 గంటల నుండి రైతులు క్యూ కట్టారు. అనంతరం కార్యాలయం తెరుచుకోగా రైతులు తోపులాట ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ సిబ్బంది, మహిళా పోలీస్ రైతులను లైను పెట్టించి ఎరువులను పంపిణీ చేశారు. ఏడది మండలంలో వరి సాగు గణనీయంగా పెరగ డంతో పాటు ఎరువులు సకాలంలో దొరకక రైతన్నలు ఎరు వుల కోసం పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. రైతు లందరికీ సకాలంలో ఎరువులు అందించడం జరుగుతుందని రైతులు ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారిని కృష్ణవేణి తెలిపారు.

## కనిగిరిలోని రెండు చెరువులను

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్చాలి

**కెలపోతే రానున్న కాలంలో ప్రజలకు నీటి కష్టాలు తప్పవు**

**సిపిఎం నాయకులు పీవీ శేషయ్య**



**కనిగిరి, ప్రజలకు చేరువ ప్రతినిధి :** పాలకులు అభివృద్ధి గురించి, సంపద సృష్టి గురించి ఉదరగొడుతున్నారని, ప్రజలు ఈ మాయలో పడిపోరాదన్నా రని సిపిఎం నాయకులు పీవి శేషయ్య శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడం గురించి, వాటర్ గ్రిడ్ పథకం గురించి, ఇంటింటి కొళాయి గురించి, ఫ్లోర్ నివారణ గురించి అదేపనిగా ఉదరగొడు తున్నారు కానీ ఆచరణలో అడుగు ముందుకు పడటం లేదు. కనిగిరి ప్రజలను చుట్టుముట్టనున్న నీటి కష్టాలకు పరిష్కారం కని గిరి పెద్ద చెరువు, నాగుల చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లుగా మార్చి, సాగర్ జలాల నిల్వలకు గ్యారెంటీ ఇవ్వాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు కోట్లు వెచ్చిస్తున్నారు తప్ప, సాగర్ జలాల నీటి నిల్వలు గ్యారెంటీ దిశగా పాలకుల ఆలోచన ముందుకు సాగడం లేదు. ఈ సెప్టెంబర్ నెలలో గత పది రోజు లుగా కాసిన ఎండలకు జనం అల్లాడిపోయారు. బోర్లలో నీటిమ ట్టం పడిపోతున్నది.. వేసిన పైరులు మాడిపోతున్నవి. బ్రహ్మంగారి చెప్పిన కాలజ్ఞానం ప్రకారం కనిగిరిని కనక పట్టణంగా చేస్తానన్న ఊహలు అసలు త్రాగు నీరు గ్యారెంటీ లేకుండా అమలు ఎలా సాధ్యం? 15 నెలల కాలం గడిచిన కనిగిరి పెద్ద చెరువు, నాగుల చెరువు ఆక్రమణలను ప్రస్తుత పాలకులు ఎందుకు తొలగించలేక పోయారు. ఫెన్సింగ్ ఎందుకు వేయలేదు. ఎవరి ప్రయోజనాల కోసం ఆరాటపడుతున్నారో పాలకులు సమాధానం చెప్పాలి. ఒంగోలులో ఐదు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేస్తున్నారు. ప్రజల అవసరాలకు తీరడం లేదు. ఈ క్రమంలో ఎస్ఎన్ పాడు, పేర్నమిట్ట, వల్లూరు, పెళ్లూరు, కొప్పోలు ఈ ఐదు చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్చి, సాగరు నీటి సరఫరా లైన్లతో అనుసంధానించాలనే డిమాండ్ చేశారు.

# కేశవకు, శ్రీనుకు శ్రీసాయి ప్రజాసేవారత్న జాతీయ పురస్కారం




**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** కందుకూరు పట్టణానికి చెందిన ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులుకు శనివారం చిలకలూరిపేటలోని మెడికల్ హాల్ లో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల సమక్షంలో వారి చేతుల మీదుగా శ్రీసాయి ప్రజాసేవారత్న జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు కేశవ,శ్రీను మాట్లాడుతూ శ్రీ సాయి ప్రజాసేవారత్న అవార్డుకు మేము చేస్తున్న వివిధ రకాల భక్తి,సేవా కార్యక్రమాలను గుర్తించి మమ్మల్ని ఎంపిక చేసిన పూసపాటి బాలాజీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం నిరుపేదలకు,మతిస్థిమితం లేనివారికి, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ, వివిధ రకాల సేవలను గుర్తించి వచ్చింది అని తెలిపారు. ఈ సందర్భంగా వారి మిత్రులు బంధువులు కేశవకు, శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అపదలో ప్రజలకు అండగా

# సీఎం సహాయనిధి

**ఎమ్మెల్యే ఇంటూరి... 53 మందికి 31 లక్షల చెక్కులు అందజేత**



**కందుకూరు, ప్రజలకి చేరువ ప్రతినిధి :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.శనివారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా 53 మంది లబ్ధిదారులకు 31 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స చేయించుకునే పేదలకు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి సహాయం పేదలకు అందలేదని విమర్శించారు.గుడ్లూరు మండ లంలో 6 మందికి 4.22 లక్షలు,ఉలవపాడు : 5 మందికి 4.50 లక్షలు,లింగసముద్రం 13 మందికి 5.04 లక్షలు, కందుకూరు 5 మందికి 4.17 లక్షలు,కందుకూరు పట్టణం: 6 మందికి 5.70 లక్షలు, వలేటివారిపాలెం మండలం: 12 మందికి ?7.60 లక్షల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి యువ నాయకులు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, పూరిమెట్ల గురునాథం, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, తల్లపనేని రవీంద్ర పాల్గొన్నారు.

## వైసీపీ కందుకూరు ఇన్చార్జి

# సంస్కారవంతంగా మాట్లాడాలి



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి :** వైసిపి కందుకూరు ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ అర్థరహితంగా,సంస్కారహీనంగా మాట్లాడడం సబబు కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం ఆయన తన కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, అర్థరహిత ఆరోపణలు చేయడం బుర్రాకు ఏమాత్రం తగదన్నారు. బట్ట కాల్చి నెత్తిన వేసే చర్యలు మానుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి హితవు పలికారు.కనిగిరిలో మీ నిర్వాకం గురించి చెప్పాలంటే,నాకు సంస్కారం అడ్డువస్తుందని ఆయన ముక్తసరిగా మాట్లాడారు.నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విమానాలలో ఆంధ్రప్రదేశ్ కు తరలించిన మంత్రి లోకేష్ చర్యలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాట్మండులో జరుగుతున్న విపరీత పరిణామాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి తెలుగువారిని వెనువెంటనే ప్రత్యేక విమానాలలో స్వరాష్ట్రానికి రప్పించిన మంత్రి లోకేష్ అభినందనీయుడన్నారు.అనంతపురంలో భారీ బహిరంగ సభ ఉన్నప్పటికీ దాన్ని ప్రక్కన పెట్టి నేపాల్ లో ఆపదలో ఉన్న తెలుగువారిని ఆదుకోవడమే తన ప్రథమ ప్రాధమ్యం గా లోకేష్ క్రియాశీలకంగా పని చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రుల కష్టసుఖాల్లో వెన్నంటి ఉండే పార్టీ అని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. జగన్ ఈ పనిని సైతం ఎగతాళి చేయడం సిగ్గుచేట న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 1. 63 కోట్ల మందికి ఒక్కో కుటుంబానికి 25. లక్షల చొప్పున ఆరోగ్య భీమా తీసుకురావడం దేశ చరిత్రలోనే అద్వితీయ ఘట్టంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభివర్ణించారు. పేదల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కున్న అభిమానానికి ఇది నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి అన్ని విధాల సహకరిస్తుందని ఆయన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు కందుకూరునియోజకవ ర్గంలో 15. నెలల కాలంలో 620. మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించడం జరిగిందన్నారు.వైకాపా రైతు పోరుబాట పేరిట రైతులను వంచించడం సమంజసం కాదన్నారు. నాడు జగన్ వరి రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు ఎగనామం పెట్టారని ఆయన దుయ్యబట్టారు. యూరియా కొరత అనేది వైకాపా అబూత కల్పన న్నారు. నల్ల బర్లి పొగాకు రైతులను తమ ప్రభుత్వం సత్వరమే ఆదుకుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని, రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

# భారతదేశ విముక్తి తత్వవేత్త అంబెడ్కర్

**అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇంగిలాల రామచంద్రరావు**

**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి :** భారతదేశ విముక్తి తత్వవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు అన్నారు.శనినివారం కనిగిరి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంత అధ్యయన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అంబేద్కర్ చాలామంది దృష్టిలో అన్నగారిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్ల స్థాపకుడుగాను ప్రచారం జరుగుతుందని అంత మాత్రమే కాక ఆయన భారత దేశ విముక్తి తత్తవేత్త భారతదేశ దోపిడి తత్వశాస్త్రముగా బ్రాహ్మణ వాదం దానికి విరుగుడుగా భారతదేశానికి విముక్తి తత్వశాస్త్రాన్ని అందించాడు అందువల్ల ఈయన



భారత దేశ విముక్తి తత్వవేత్త అవుతాడు అన్నారు.అంబేద్కర్ ఆధునిక భారతదేశ బుద్ధుడు 1986 అక్టోబర్ 14వ తేదీన ఐదు లక్షల తన అనుచరులతో మహారాష్ట్రలోని నాగపూర్ నగరంలో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించాడు ఆ తరువాత ప్రపంచ మత చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు ఆధునిక భారతదేశ బుద్ధుడిగా పేరుగాంచిన వాడైన బుద్ధ అండ్ ధర్మ పేరుతో బౌద్ధ ధర్మ విశిష్టత దాని ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, పూలే సేవా సమితి నాయకులు దేవపురి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాప బత్తిని నారయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎనుబరి రవీంద్రబాబు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, ప్రముఖ న్యాయవాది యరజాల బాల నారాయణ, బిటిఏ నాయకులు చీమలదిన చిన్న వెంకయ్య, ఏడిపిఎస్ నాయకులు చిట్చెట్టేటి రమణయ్య, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ గోవిందయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు టి ఏ ప్రతాప్, సామాజిక ఉద్యమకారులు కలవకురి శాంత రాజు, కొటికల బాల బాదర్ల, బి టి ఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు, అంబేద్కర్ వారసులు బుద్ధిస్టులు తదితరులు పాల్గొన్నారు,

# నెక్సాన్, క్రెటా ఈవీలకు షాక్

## 460 కి.మీ. రేంజ్‌తో ఎంజీ విండ్‌సర్ ప్రో రిలీజ్!



ఎంజీ మోటార్స్ ఉత్పత్తి చేసిన కార్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ వెహికల్ మార్కెట్ పై కన్నేసిన ఈ కంపెనీ మరో అద్భుతమైన కారు ఆవిష్కరణ చేసింది. ఈ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ SUV మంగళవారం, మే 6న విడుదల అయింది. ఈ కారు టాటా నెక్సాన్ ఈవీ, హ్యుందాయ్ క్రెటా ఈవీలకు గట్టిపోటీ ఇస్తుందని అంటున్నారు. ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో సంచలనం సృష్టిస్తున్న JSW MG విండ్‌సర్ లాంగ్ రేంజ్ మోడల్ రిలీజ్ చేసింది. కంపెనీ దీనికి JSW MG విండ్‌సర్ ప్రో అని పేరు పెట్టింది. ఇది ఒకే ఛార్జ్‌పై ఎక్కువ దూరం ప్రయాణించగలదు. విండ్‌సర్ ప్రోలో కంపెనీ అనేక మార్పులు చేసింది, తద్వారా ఇది తక్కువ రేంజ్ కలిగిన విండ్‌సర్ నుంచి పూర్తి భిన్నంగా ఉండనుంది. విండ్‌సర్ ప్రోలో కంపెనీ అల్లాయ్ వీల్ డిజైన్‌ను మార్చి, డైమండ్ కట్ వీల్స్‌ను అందించింది. ఈ వీల్స్ సరిగ్గా ఎంజీ హెక్టర్?లో ఉపయోగించిన వీల్స్ లాగానే ఉన్నాయి. అంతేకాకుండా, కొత్త విండ్‌సర్ ప్రో సేఫ్టీ పరంగా కూడా అద్భుతంగా ఉండబోతోంది. దీని టెయిల్ లైట్ దగ్గర ADAS బ్యాడ్జ్ ఉన్న ఫోటోలు లీక్ అయ్యాయి. దీని ద్వారా ఈ కారులో మీకు ఎక్స్ ట్రా రేంజ్‌తో పాటు ఎక్స్ ట్రా సేఫ్టీ కూడా లభిస్తుందని స్పష్టమవుతోంది. సాధారణ విండ్‌సర్ ఈవీలో ప్రస్తుతం ADAS ఫీచర్ లేదు. కంపెనీ విండ్‌సర్ ప్రోను కొత్త కలర్ థీమ్‌లో కూడా వచ్చింది. ఇది సాధారణ, ప్రీమియం కస్టమర్‌లను వేర్వేరుగా ఆకర్షించడానికి సహాయపడుతుంది. విండ్‌సర్ ప్రోలో కంపెనీ ఒక ప్రత్యేకమైన టెక్నాలజీని జోడించింది. దీని ద్వారా ఈ కారును ఇంటికి ఇన్వర్టర్‌గా కూడా ఉపయోగించవచ్చు. వాస్తవానికి ఇందులో V2L అంటే వెహికల్ 2 లోడ్ టెక్నాలజీని అందించారు. దీని సహాయంతో మీరు ఈ కారు బ్యాటరీని ఇతర పరికరాలకు విద్యుత్ సరఫరా చేయడానికి ఉపయోగించవచ్చు. ప్రస్తుతం విండ్‌సర్ కారులో కంపెనీ 38 kWh బ్యాటరీ ప్యాక్‌ను అందిస్తోంది. ఇది ఒకే ఛార్జ్‌పై 332 కి.మీ. క్లెయిమ్డ్ రేంజ్‌ను ఇస్తుంది. కొత్త విండ్‌సర్ ప్రోలో కంపెనీ 50.6 kWh బ్యాటరీ ప్యాక్‌ను తీసుకువచ్చింది. దీని క్లెయిమ్డ్ రేంజ్ 460 కి.మీ.. అయితే దీని ధర సాధారణ ఎంజీ విండ్‌సర్ కంటే ఖచ్చితంగా ఎక్కువగా ఉంటుంది. విండ్‌సర్ ఈవీని కంపెనీ గతేడాది సెప్టెంబర్‌లో విడుదల చేసింది. ఈ కారు ధర రూ.10 లక్షల లోపు ఉంది, బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ ఆప్షన్ కూడా అందించారు. ఈ విధంగా ఈ కారు రాత్రికి రాత్రే మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. అమ్మకాల విషయంలో ఇది వరుసగా అనేక నెలలు నంబర్-1 ఎలక్ట్రిక్ కారుగా రికార్డు సృష్టించింది. నెక్సాన్, పంచ్‌లను కూడా వెనక్కి నెట్టింది. దీని ఎక్స్‌పెక్టెడ్ ధర రూ.15 లక్షల కంటే ఎక్కువ ఉండవచ్చు. ఎక్కువ రేంజ్, లేటెస్ట్ ఫీచర్లతో వస్తున్న విండ్‌సర్ ప్రో విడుదలైన తర్వాత, కాంపాక్ట్ ఎలక్ట్రిక్ ఎస్ యూవీ సెగ్మెంట్‌లో తీవ్రమైన పోటీ నెలకొనే అవకాశం ఉంది.

## హెల్మెట్ ధరించకపోవడం వల్ల

# ఎన్ని మరణాలో తెలుసా?



ఓ వ్యక్తి జీవితాన్ని తలకిందులు చేయడమే కాదు.. ఆ వ్యక్తిపై ఆధారపడిన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంటాయి రోడ్డు ప్రమాదాలు ఓ వ్యక్తి జీవితాన్ని తలకిందులు చేయడమే కాదు.. ఆ వ్యక్తిపై ఆధారపడిన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంటాయి రోడ్డు ప్రమాదాలు. వీటి నివారణకు ప్రభుత్వాలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. వాహనాలు నడిపేవారి అలసత్వమో, నిర్లక్ష్యమో, లెక్కలేనితనమో ఈ ప్రమాదాలకు కారణమవుతుందని అంటున్నారు. ప్రధానంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని.. సీటు బెల్టు ధరించడం చాలా ముఖ్యమని.. అతివేగం ప్రమాదకరమని ఎన్ని చెప్పినా.. వాటిని పరిగణలోకి తీసుకోకపోవడంతో జరిగేవి జరుగుతూనే ఉండటం గమనార్హం! ఈ సమయంలో... గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల లెక్కలు తెరపైకి వచ్చాయి. వీటిలో 55% ప్రమాదాలు ఆరు రాష్ట్రాల్లోనే జరుగుతుండటం గమనార్హం. అవును... దేశంలో గత ఏడాది జరిగిన 1,73,000 రోడ్డు ప్రమాద మరణాల్లో సుమారు 55% ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోనే జరిగాయని ఘణాంకాలు చెబుతున్నాయి! వీటిలో ప్రధానంగా రాజస్థాన్ రాష్ట్రం మరణాల్లో ఆందోళనకరమైన పెరుగుదలను నమోదు చేసింది. ఇందులో భాగంగా... 2022తో పోలిస్తే మహారాష్ట్ర 1శాతం, తమిళనాడు 2.6, మధ్యప్రదేశ్ 2.8, ఉత్తరప్రదేశ్ 4.7, కర్ణాటక 5.2 శాతం అధికంగా మరణాలు నమోదు చేయగా... రాజస్థాన్ లో మాత్రం ఈ పెరుగుదల 6 శాతంగా ఉంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పంచుకున్న వివాల ప్రకారం ఈ డేటా విడుదలైంది! ఈ వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సగటున రోజుకు 474 మంది చనిపోయారని.. ప్రతీ మూడు నిమిషాలకు ఒకరు ఈ ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని అంటున్నారు. ఇదే సమయంలో... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లు ధరించకపోవడం వల్ల 70% మరణాలు సంభవిస్తున్నాయని చెబుతున్నారు. ఈ స్థాయిలో రోడ్డు మరణాల సంఖ్య పెరుగుతుండటంపై కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, ఇంజినీర్లు అన్ని ప్రాణాంతక ప్రమాదాలనూ విచారించి.. కారణాలను కనుగొని, దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు. 2003లో రోడ్డు మరణాలు సంభంవించిన టాప్ - 5 రాష్ట్రాలు: ఉత్తర ప్రదేశ్ - 23,652 తమిళనాడు - 18,347 మహారాష్ట్ర - 15,366 మధ్య ప్రదేశ్ - 13,798 కర్ణాటక - 12,321 రాజస్థాన్ - 11,762


# పివిఆర్ ఐనాక్స్ నష్టాలు 125 కోట్లు!




పెద్ద స్టార్ల సినిమాలు విడుదలకు రాకపోవడం, వచ్చిన సినిమాలేవీ సరిగా ఆడకపోవడం వంటి సమస్యలతో పీవీఆర్ ఐనాక్స్ ఈ క్వార్టర్‌లో 25శాతం మేర నష్టాలను చవి చూసినట్టు తెలిపింది. పెద్ద స్టార్ల సినిమాలు విడుదలకు రాకపోవడం, వచ్చిన సినిమాలేవీ సరిగా ఆడకపోవడం వంటి సమస్యలతో పీవీఆర్ ఐనాక్స్ ఈ క్వార్టర్‌లో 25శాతం మేర నష్టాలను చవి చూసినట్టు తెలిపింది. నాల్గవ త్రైమాసికంలో (క్యూ4) రూ.125.3 కోట్ల నికర నష్టాన్ని అందుకోగా, ఇది మునుపటి త్రైమాసికంలో (క్యూ3) రూ.35.5 కోట్ల లాభంతో పోలిస్తే ఇబ్బందికర పరిణామం అని పీవీఆర్ తెలిపింది. ఈ ఏడాది బాక్సాఫీస్ కి ఏమాత్రం కలిసి రాలేదు. నార్త్ లో సరైన సినిమాలేవీ రిలీజ్ కాలేదు. అస్థిరమైన రిలీజ్ లతో సినిమా క్యాలెండర్ నిరాశపరిచింది. తక్కువ కంటెంట్ కారణంగా మల్టీప్లెక్సులు కళకళలాడలేదు. దీని ఫలితంగా కంపెనీకి స్థూల బాక్సాఫీస్ ఆదాయంలో 9 శాతం తగ్గుదల ఏర్పడింది! అని కంపెనీ తెలిపింది. మల్టీప్లెక్స్ ఆపరేటర్ కార్యకలాపాల నుండి ఆదాయం నాలుగో క్వార్టర్‌లో 27.3 శాతం తగ్గి రూ.1,249.8 కోట్లకు చేరుకుంది. మూడో త్రైమాసికంలో రూ.1,717.3 కోట్లు ఉండగా, ఇప్పుడు చాలా నష్టం వాటిల్లింది. 14 శాతం మేర సినిమాల విడుదలలు తగ్గిపోవడం కూడా ఈ పరాజయానికి కారణం అని తెలుస్తోంది. గత త్రైమాసికంలో రూ. 1,759.1 కోట్ల నుండి, ఈ త్రైమాసికంలో రూ. 1,311.2 కోట్లకు రెవెన్యూ తగ్గింది. మూడవ త్రైమాసికంలో రూ. 46.2 కోట్లుగా ఉన్న పన్నుకు ముందు లాభం క్యూ4లో రూ. 167.7 కోట్ల నష్టంగా మారింది. గత త్రైమాసికంలో రూ.35.9 కోట్ల లాభంతో పోలిస్తే, నాలుగో త్రైమాసికంలో రూ.125 కోట్ల నష్టం ఎదురైంది. ఆదాయం తగ్గినా కానీ, ఐనాక్స్ తన ఖర్చులను చాలా వరకూ తగ్గించుకోగలిగింది. మూడో త్రైమాసికంలో రూ.1,712.8 కోట్లతో పోలిస్తే, క్యూ4లో మొత్తం ఖర్చులు 13.67 శాతం తగ్గి రూ.1,478.7 కోట్లకు చేరుకున్నాయి.

# 'అంటిలియా' సీక్రెట్!

## వక్ఫ్ భూమిలో అంత పెద్ద ఇల్లు ఎలా కట్టారు?



ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, భారతీయ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ నివాసం 'అంటిలియా' మరోసారి వార్తల్లో నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటైన ముఖేష్ అంబానీ 'అంటిలియా'ను దాదాపు రూ.15,000 కోట్లతో నిర్మించారు. అయితే ఈసారి ఈ ఇల్లు ధర లేదా అంబానీల గురించి కాకుండా వక్ఫ్‌కు సంబంధించిన వివాదంతో చర్చనీయాంశమైంది. ముఖేష్ అంబానీ 'అంటిలియా' వక్ఫ్ భూమిలో నిర్మించబడిందని కొందరు వాదిస్తున్నారు. అసలు ఈ వాదనలో ఎంత నిజం ఉందో తెలుసుకుందాం.

**అసలు విషయం ఏమిటి? :** దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవేత్త అయిన ముఖేష్ అంబానీ ఇల్లు 'అంటిలియా' మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఇటీవల పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడంతో ఈసారి చర్చ మొదలైంది. ముంబైలోని పెరేడ్ రోడ్ ప్రాంతంలో ఉన్న 'అంటిలియా' వక్ఫ్ బోర్డు భూమిలో నిర్మించబడిందని కొందరు ఆరోపిస్తున్నారు. 2002లో ముఖేష్ అంబానీ వక్ఫ్ బోర్డు నుంచి దాదాపు రూ.21 కోట్లకు నాలుగున్నర లక్షల చదరపు అడుగుల ప్లాట్‌ను కొనుగోలు చేశారు. అయితే, 2005లో ఈ విషయం కోర్టుకు కూడా చేరింది. అప్పుడు మహారాష్ట్ర వక్ఫ్ బోర్డు ఈ విషయమై వాదనలు వినిపించింది. ఆ సమయంలో జరిగిన ఒప్పందంలో అప్పటి ఛైర్మన్, సీఈఓ పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డు భూమిపై ఉన్న దావా కారణంగా ఆ సమయంలోనే ఈ ఒప్పందం వివాదాస్పదమైంది. మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన ఒక నివేదికలో 1986లో కరీం భాయ్ ఇబ్రహీం అనే వ్యక్తి మత విద్య, అనాథ శరణాలయం కోసం వక్ఫ్ బోర్డుకు ఈ భూమిని ఇచ్చారని, అయితే బోర్డు దానిని అంబానీకి విక్రయించిందని పేర్కొన్నారు.

**వక్ఫ్ వద్ద ఎంత భూమి ఉంది? :** మహారాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన నివేదిక ప్రకారం వక్ఫ్ బోర్డు ఆస్తులను వ్యక్తిగత ఉపయోగం కోసం విక్రయించకూడదు. ఈ విషయం చాలా కాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉంది. వక్ఫ్ భూమిపై దావా వేయడం ఇది మొదటిసారి కాదు, ఇలాంటి అనేక కేసులు ఉన్నాయి. 1950లో భారతదేశంలో వక్ఫ్ బోర్డు వద్ద కేవలం 52,000 ఎకరాల భూమి ఉండగా, 2025 నాటికి అది 9.4 లక్షల ఎకరాలకు పెరిగిందని అంచనా వేస్తే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

# ఏపీకి మరో ఫేమస్ కంపెనీ




ఒకప్పుడు విలాసానికి ప్రతిరూపంగా ఉండే ఏసీలు ఇప్పుడు సాధారణమయ్యాయి. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఏసీల వాడకం ఇప్పుడు కామన్ గా మారాయి. ఇప్పుడు ఏసీలను ఎవరూ లగ్జరీగా చూడటం లేదు. అవసరమైన వస్తువుల జాబితాలోకి ఏసీ వచ్చేసింది. ఇక.. ఏసీలకు సంబంధించిన ప్రముఖ కంపెనీలు అన్నంతనే పలు పేర్లు గుర్తుకు వస్తాయి. అందులో తప్పనిసరిగా ఉండేది డైకిన్. జపాన్ కు చెందిన ఈ కంపెనీ పేరు చెప్పినంతనే ఏసీలు.. ఫ్రిజ్ లతో పాటు పలు ఎలక్ట్రికల్ వస్తువులు గుర్తుకు వస్తాయి. అలాంటి ప్రముఖ కంపెనీ ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. ఏపీలోని శ్రీసిటీలో 75 ఎకరాల్లో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో కంప్రెసర్ల తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనుంది. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ భాగస్వామ్యంతో ఈ పెట్టుబడులు పెట్టనున్నారు. డైకిన్ ఇండియా.. రెచి ప్రెసిషన్ కలిసి ఇన్వర్టర్.. నాన్ ఇన్వర్టర్ ఏసీల్లో వాడే రోటరీ కంప్రెసర్లను తయారు చేస్తారు. వీటిని దేశీయంగానే కాదు.. కొన్ని దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మెజార్టీ వాటాదారుగా డైకిన్ ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25 మార్చి 31 లోపు) లోపే పెట్టుబడుల ప్రతిపాదన కార్యరూపంలోకి రానుంది. శ్రీసిటీలో ఏర్పాటు చేసే యూనిట్ తో కలిపి దేశంలో మూడు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు అవుతుంది. మరో ప్రత్యేకత ఏమంటే.. ఈ సంస్థకు శ్రీసిటీలో ఏర్పాటు చేసే యూనిట్ ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది. ప్రస్తుతం దేశంలో 20 లక్షల ఏసీ యూనిట్లను డైకిన్ తయారు చేస్తోంది. మరో ఆరేళ్లలో అంటే 2030 నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏడాదికి 50 లక్షల యూనిట్లకు చేర్చాలన్నదే లక్ష్యంగా కంపెనీ భావిస్తోంది. దేశీయంగా ఏసీ అమ్మకాల్లో మెజార్టీ వాటాను సొంతం చేసుకోవాలన్నది డైకిన్ లక్ష్యంగా చెబుతున్నారు. తాజా ఒప్పందంతో మధ్యతరగతి వారికి తక్కువ ధరలకే ఏసీలను అందించటం సాధ్యమవుతుందని చెబుతున్నారు. ఒకటి తర్వాత ఒకటి చొప్పున ఏపీకి వస్తున్న కంపెనీల జాబితాలో డైకిన్ చేరినట్లైంది.


## అమెరికా చదువులకు

# ఇండియాలో ఎందుకంత క్రేజ్.. ?



ప్రపంచంలో ఎక్కువ శాతం మంది విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి ఇష్టపడుతున్నారు. అందులో మన దేశం వారు అతీతులేమీ కాదు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే వారి సంఖ్య నానాటికి పెరుగుతోంది. తమ కొడుకు అమెరికా వెళ్లి చదువుకోవాలని తల్లిదండ్రులు కలలు కంటున్నారు. దీనికి ఉన్న ఆస్తులను అమ్మి విదేశాలకు పంపిస్తున్నారు. అమెరికాలో ప్రస్తుతం 2.89 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. 2022-23 సంవత్సరంలో వీరి సంఖ్య 35 శాతం పెరగడం గమనార్హం. ఇన్నాళ్లు అమెరికాలో చైనా విద్యార్థులే అధికం కాగా ప్రస్తుతం వారి స్థానాన్ని మనవారు అధిగమిస్తున్నారు. గత నాలుగేళ్లుగా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, డల్లాస్ లలో చైనా కన్నా మన విద్యార్థులు 3 వేల నుంచి 4,400 పెరగడం విశేషం. భారతీయ విద్యార్థుల ఉత్సాహం గుర్తించిన యూనివర్సిటీలు వారిని ఆకర్షిస్తున్నాయి. అక్కడ చదువుకోవడానికి వారికి కావాల్సిన అన్ని వనరులు కల్పిస్తున్నాయి. దీంతో మన విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్లేందుకు ఉత్సుకత చూపిస్తున్నారు. అక్కడ చదువుకుంటే జీవితం స్థిరపడుతుందని భావించి అక్కడే చదువుకోవాలని పట్టుబడుతున్నారు. మన వారి ఆశయాలను గుర్తించిన విద్యాసంస్థలు వారికి చేరువ కావాలని ప్రయత్నిస్తున్నాయి. దీంతో అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం మన దేశం నుంచి 15 లక్షల మంది విద్యార్థులు విదేశాల్లో చదువుకుంటున్నారు. కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి దేశాల వైపు ఎక్కువ మంది వెళ్తున్నారు. అమెరికా యూనివర్సిటీల్లో ఎక్కువ మంది భారతీయ విద్యార్థులే ఉంటున్నారు. ఇక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశాల ఆమోదం రేటు 0.2 ఉండగా అమెరికాలో పేరుగాంచిన హార్వర్డ్ యూనివర్సిటీలో ఇంకా ఎక్కువ ఉండటం చూస్తుంటే మన వారు అక్కడకే వెళ్లాలని భావిస్తున్నారు. దీంతోనే మన విద్యార్థులు విదేశాల బాట పడుతూ అక్కడే స్థిరపడుతున్నారు.

# భారత్‌లో విమానాలకు విముక్తి..



ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ - పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్ లోని పలు విమానాశ్రయాలను మూసివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇందులో భాగంగా.. ఆ విమానాశ్రయాల సంఖ్య 32 కాగా.. ఎప్పటివరకూ అనే ప్రశ్నకు సమాధానం మే 15. అయితే తాజాగా గుడ్ న్యూస్ వచ్చేసింది. అవును... భారత్ - పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేశంలో 32 విమానాశ్రయాలను మూసేసిన కేంద్రం, మరికొన్నింటిని హై సెక్యురిటీ జోన్ లో పెట్టింది. ఈ సమయంలో శనివారం సాయంత్రం తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తొలగిపోవడంతో ఎయిర్ పోర్టులను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ప్రకటించింది. వాస్తవానికి తొలుత మే 15వరకూ మూసివేయాలని భావించినప్పటికీ.. కారణం ఏదైనప్పటికీ పరిస్థితులు కాస్త మెరుగుపడటంతో వాటిని తెరిచినట్లు అధికారులు వెల్లడించారు.కాగా... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాక్ లోని వివిధ ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు చేయడంతో.. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే చండీగఢ్, శ్రీనగర్, అమృత్ సర్, శింలా, జోధ్ పుర్, ధర్మశాల, కిషన్ గఢ్, జమ్మూ, రాజ్ కోట్ తదితర విమానాశ్రయాలను మూసివేస్తున్నట్లు పౌర విమానయాన శాఖ ప్రకటించింది.

PRINTED,PUBLISHED AND OWNED BY NARALA MURALI PRINTED AT SUNDAY PRINTING PRESS, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006.
AND PUBLISHED FROM H NO. 5-212-4, KOTTURU , KANIGIRI, PRAKASAM, ANDHRA PRADESH - 523230 RNI NO : APTEL 2020/80178. CELL : +91 891 934 5606 EDITOR : KUMAR